హైదరాబాద్ వార్త

అద్భుత శబ్ద సౌందర్యం రుక్మిణీపతి శతకం : డా. కె.వి.రమణాచారి

రుక్మిణీశతకంను ఆవిష్కరిస్తున్న డా. భాస్కరరావు, డా. కె.వి.రమణాచారి, పి.సుబ్బారావు తదితరులు

రవీంద్రభారతి, ఆగస్టు 4 ప్రభాతవార్త : సుమారు వందేళ్లక్రితం రాజగోపాల శతకం, ఉద్దండరాయ శతకం, రుక్మిణీపతి శతకమనే మూడు శతకాలను చిన్నపుస్తకంగా వేశారని, ఆ పుస్తకం వేసేటప్పుడు శేషాద్రిరమణ మహాకవులు ఈ ప్రతి సముద్రస్నానం చేసినట్లుందని ప్రయోగం చేశారని, నేడు ఏపి ఎస్.ఎఫ్.సి విశ్రాంత అధికారి దిట్టకవి వెంకట సత్య గోపాలరావు దీన్ని పునర్ముద్రణ చేయడం అభినందనీయమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సాహితీ కిరణం ఆధ్వర్యంలో గురువారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో దిట్టకవి రామయోగి దీక్షితులు రచించిన రుక్మిణీపతి శతకం మలిముద్రణ ఆవిష్కరణోత్సవం ఘనంగా జరిగింది. ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తక ఆవిష్కర్త డా. బొల్లినేని భాస్కరరావు ముఖ్యఅతిథి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి, విశిష్ట అతిథులు పొత్తూరు సుబ్బారావు, గుదిబండి వెంకటరెడ్డి, ఆత్మీయ అతిథులుగా అంజయ్య, పొత్తూరి సుబ్బారా వు, పి.వెంకటకృష్ణారావు, డా. రామకృష్ణారావు, గోపాలబా బు, పుస్తక పరిచయకర్తగా డా. మలగ అంజయ్యలు రుక్మిణీపతి శతకంను ఆవిష్కరించి ప్రసంగించారు.

గ్రేటర్ ఆర్‌టిసిలో...

పెనాల్టీల గోల

మైలేజీ తగ్గిందా వేతనంలో కోతే !

గ్రేటర్ ఆర్‌టిసి కొత్త నిబంధనలపై బెంబేలెత్తుతున్న సిబ్బంది

ఇప్పటి వరకూ పెనాల్టీలను సంస్థనే భరించిందంటున్న మేనేజ్‌మెంట్

హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : ఆదాయమే పరమావధిగా పని చేస్తున్న గ్రేటర్ ఆర్‌టిసి తాజాగా నగర ఉద్యోగుల విషయంలో కఠినంగా ఉంటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధుల నిర్వహణలో అలసత్వంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న ఆర్‌టిసి ఇటీవల ఉద్యోగులకు పలు నిబంధనలు విధించడం ఇందుకు నిదర్శనంగా ఉద్యోగులు చెబుతున్నారు. ఇందులో మైలేజీ తగ్గకుండా బస్సులను నడిపించుకోవాలని ఆదేశించింది. వరుస వర్షాలతో రోడ్లన్నీ పాడవడంతో వేగం పూర్తిగా తగ్గింది. దీనికి తోడు బస్సుకు సంబంధించిన వివిధ పార్ట్స్ ఎక్కడి కక్కడ ఊడి పడుతున్నాయని డ్రైవర్లు చెబుతున్నారు. వర్షాలతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిందని, సంస్థ నష్టాలు మరింతగా పెరగకుండా ప్రజలతో మమేకం అవుతూ వారు ఎక్కడ అడిగితే అక్కడ బస్సులను ఆపి ఎక్కించుకుంటున్నామని డ్రైవర్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే పాతబస్తీ మిధానీ డిపోలో మాత్రం సిబ్బంది వేతనాల్లో భారీగా కోతలు పడుతున్నాయి. అదేమని అడిగితే మీరు నడిపించిన బండ్ల మైలేజీ తగ్గిందని డిపో మేనేజర్లు ఇతర అధికారుల నుండి సమాధానం వస్తోందని సిబ్బంది వాపోతున్నారు. ఉదా.. మిధానీ ఆర్‌టిసి డిపోనే తీసుకుంటే ఇక్కడ వెంకన్న అనే ఓ డ్రైవర్ కు డిపో మేనేజర్ ఇటీవలే షో కాజ్ నోటీసు జారీ చేశారట!. సూపర్ లగ్జరీ బస్సును నడిపే మీరు గత ఏప్రిల్ నెలలో 102 లీటర్ల మేర డీజిల్‌ను అదనంగా వినియోగించారని సదరు షో కాజ్ నోటీసులో సెలవిచ్చారట. దీనికి సరైన సమాధానం తెలియజేయకుంటే అదనంగా వినియోగమైన ఆ డిజిల్‌కు సరిసమా నంగా మీ వేతనంలోంచి కోత ఎదుకు పట్టరాదో తెలియజేయాలని ఆ షోకాజ్ నోటీసులో తెలిపారట. రోజు వారీగా సదరు డ్రైవర్ చేసిన డ్యూటీకి సంబంధించిన మొత్తం నుండే కోత పడనుండడంతో ఇలాంటి షో కాజ్ నోటీసులపై ఆర్‌టిసి డ్రైవర్లు ఆందోళన చెందారు. ప్రభుత్వ ఉద్యోగులకైతే నేమో ఒకటి రెండేళ్లకే టిఏ డిఏ బోనస్ ఇంక్రిమెంట్లు పెంచుకుంటుంటే ఆర్‌టిసిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులను ఎందుకు క్రియోట్ చేస్తున్నారని అంటున్నా రు. మూడు నాలుగేళ్లుగా జీతాలే పెంచక పోగా తమకు ఈ పెనాల్టీలేమిటీ? అని నిలదీస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్‌టిసి లాభాల బాట పయనించిందని, తెలంగాణ ఉద్యమం కోసం తాము సైతం అన్నట్లు ఆందోళన బండ్‌లు చేయడంతో ఆర్‌టిసి నష్టాలను చవి చూసిందన్నారు. నష్టాల నుండి బయటపడేందుకు కిందా మీదా పడుతున్నామని, శాయా శక్తులా కృషి చేసి ప్రయాణికులకు దగ్గరవుతూ వారి అభిమానాలను చూరగొంటున్నామని డ్రైవర్లు, కండక్టర్లు చెబుతున్నారు. మిధానీ డిపో తరహాలోనే రాణిగంజ్ 1,2 డిపోలలో నూ పలువురికి నోటీసులు జారీ అయినట్లు సమాచారం అయితే సిబ్బంది మాత్రం ఈ విషయాన్ని బయటికి చెప్పుకోలేక సతమతమవుతున్నారని సంఘాల పెద్దలతో చర్చలు జరిపి వేతనాలు కోత పడకుండా చేయాలని కోరుతున్నారని చెబుతున్నారని తెలుస్తోంది. మిధానీ డిపో మేనేజర్ ఇచ్చిన షో కాజ్ నోటీసులతో ఇప్పుడు ఇతర డిపోలలోని డ్రైవర్లు, కండక్టర్లలో ఆందోళన పెరుగు తోంది. నిజానికి సూపర్ లగ్జరీ బస్సు లీటర్‌కు 5.20 కిలోమీటర్ల మేర మైలేజీ ఇవ్వాలన్నది ఆర్‌టిసి సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. కాగా డ్రైవర్లు గత నెలలో 4.65 కిలో మీటర్ల మైలేజీతో బస్సులను నడిపించినట్లు చెబుతున్నారు. ఇప్పుడున్న పాత డొక్కు బస్సులకు ఈ మైలేజీ గొప్పేనని డ్రైవర్లు, కార్మికులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా కొత్త బస్సుల కొనుగోలుకు సంబంధించి ప్రకటనలు మాత్రమే వస్తున్నాయి తప్ప వాటి కొనుగోలు ఎప్పటికి పూర్తి కానుందో తెలియని అయోమ య పరిస్థితులే ఉన్నాయంటున్నారు.

డ్రైవర్ల పెనాల్టీలనూ ఇప్పటి వరకూ సంస్థనే కట్టిందా?

కాగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా డ్రైవర్లు ట్రాఫిక్ వైలేషన్‌కు పాల్పడి భారీగా ఛాలన్లకు కారకులయ్యారని డిపో మేనేజర్లు ఇతర ఉన్నతాధికారులు చెబుతున్నారు. గడచిన మూడేళ్లలో 15 లక్షల 23 వేల రూపాయల పెనాలిటీలను ఆర్‌టిసి సంస్థ కట్టిందని గుర్తు చేస్తున్నారు. ఉదా.. జనవరి 2017 నుండి ఆగస్టు 31, 2019 వరకే ఇంత పెద్ద మొత్తంలో ఛాలన్లను ఆర్‌టిసి కట్టిందని చెబుతున్నారు. డ్రైవర్ల తప్పిదాల కారణంగా సగటున ఆర్‌టిసి నెలకు రూ. 7 లక్షల వరకు పెనాలిటీలు వస్తున్నాయని, వీటిని విధి లేని పరిస్థితుల్లో కట్టాల్సి వస్తోందని చెబుతున్నారు. మోటార్ వెహికిల్ యాక్ట్ 1988 ప్రకారంగానే ట్రాఫిక్ వైలేషన్ కింద ఛాలనాలను జారీ చేస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. 2021 సంవత్సరంలోనూ 790 ఛాలెన్స్ ద్వారా రూ. 450 లక్షల ఛాలనాలు వచ్చాయని, ఇందులో రూ.2.61 లక్షలను సంస్థ నిధుల నుంచి చెల్లింపులు చేశామని అధికారులు చెబుతున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య



పేట్‌బషీరాబాద్, ఆగష్టు 4, ప్రభాతవార్త : ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కామారెడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదవుతున్న అక్షయ(16) రెండు వారాల క్రితమే పేట్‌బషీరాబాద్ ఎన్‌సీఎల్ కాలనీలో నివాసం ఉంటున్న తల్లి దండ్రుల వద్దకు వచ్చింది. గురువారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకొని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కుంది. అక్షయ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ట్రాఫిక్ పోలీస్ 'చలాన్ల' వ్యాపారం

ప్రశ్నించినవారిపై గూబగుయ్యుమనిపిస్తున్న పోలీసులు

చలాన్ల డబ్బులు చెల్లించకపోవడంతో వాహనదారుడిపై చేయిచేసుకున్న ట్రాఫిక్ సీఐ

నగరంలో రెచ్చిపోతున్న ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : నగరంలో ట్రాఫిక్ పోలీసులు రెచ్చిపోతున్నారు. వాహనాలపై చలాన్లు వాయించడమే కాదు ఫైన్లు చెల్లించాలంటూ వాహనదారులు చెంపలు కూడా వాయిస్తున్నారు. రెండు రోజుల క్రితం మియాపూర్ ట్రాఫిక్ సీఐ సుమన్ వాహనదారున్ని పట్టుకుని ఎడాపెడా వాయించగా, తానేం తక్కువ తినలేదు అనుకున్నారో ఏమో ద్విచక్ర వాహనదారుడిపై మరో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చేయిచేసుకున్న ఘటన కేపీహెచ్‌బీలో చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓంప్రకాశ్‌రెడ్డి అనే వ్యక్తిని కైత్లాపూర్ వద్ద కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు అపారు. వాహనంపై పెండింగ్ చలాన్లు ఉన్నాయని, వెంటనే డబ్బులు చెల్లించాలని తెలిపారు. అయితే ప్రస్తుతం తనవద్ద డబ్బులు లేవని, అత్యవసర పని మీద వెళ్తున్నానని, మరుసటి రోజు చెల్లిస్తానని కోరారు. దీంతో ఆగ్రహించిన ట్రాఫిక్ సీఐ బోసు కిరణ్..సదరు వాహనదారుడిని దుర్భాషలాడుతూ చేయిచేసుకున్నాడు. ఎందుకు కొడుతున్నారు సార్ అని వాహనదారుడు అడుగుతుంటే నా విధులకు ఆటంకం కలిగిస్తున్నావు అంటూ మరోసారి చేయి చేసుకున్నాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నల్లకుంటలో కూడా ట్రాఫిక్ పోలీసులు ఇదే దోరణితో వ్యవహరిస్తున్నారని పలువురు వాహనదారులు వాపోతున్నారు. గోల్నాకకు చెందిన రిటైర్డు ఉద్యోగి నాగరాజు(60) బుధవారం అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో ఆయన వైద్యుడి సూచనల మేరకు నల్లకుంట విజయా డయాగ్నస్టిక్ సెంటర్‌కు తన యాక్టివాపై వెళ్లి వైద్య పరీక్షలు పూర్తిచేసుకొని తిరిగి ఇంటికి వెళ్తుతుండగా ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా సమీపంలో ట్రాఫిక్ పోలీసులు అడ్డంగా నిలబడి నిలిపివేశారు..నీ యాక్టివా వాహనంపై రూ.1100 ఒక్క ట్రాఫిక్ చలాన్ పెండింగ్‌లో ఉంది. చాలన్ డబ్బులు చెల్లించే వరకు వదిలేది లేదని నాగరాజు వాహనా న్ని పక్కన పెట్టించారు.తాను ఆస్పత్రి వైద్య పరీక్షలకు వెళ్లి వస్తున్నానని ఎంత ప్రాదేయపడిన ఆ కాకీలు కరుణించలేదు. దీంతో చేసేది లేక నాగరాజు తన వద్ద ఉన్న వంద రూపాయలు చలాన్ చెల్లించి ఇంటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా..అత్యవసర పనులపై వెళ్లినవారిపై..అనారోగ్య సమస్యలతో బయటకు వెళ్లిన వాహనదారులకు ట్రాఫిక్ వెధింపులు తప్పడం లేదు. ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా, అంబర్‌పేట పాలిటెక్నిక్, రామంతాపూర్ టీవీ స్టూడియో, తార్నాక చౌరస్తా, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట ఆర్టీఏ కార్యాలయం వద్ద, నారాయణగూడ, ఎన్టీఆర్ గార్డెన్, రాజ్‌భవన్ రోడ్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే విధులను పక్కనపెట్టి, వాహనదారుల పెండింగ్ చలాన్ల వసూళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. లెక్కకుమించిన చలాన్లు పెండింగ్‌లో ఉంటే వాటిని పరిశీలించి వాహనాన్ని సీజ్‌చేయడం అనేది పరిపాటి. కానీ ఒకటి, రెండు పెండింగ్ చలాన్లు పెండింగ్ ఉన్నప్పటికీ నగరంలో ట్రాఫిక్ పోలీసులు యమభటుల్లా మారిపోతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఉన్న అసలు విధులు మానేసి ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం మొత్తం చలాన్ల వ్యాపారం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఒక్కొక్క ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు లక్ష్యం విధించడంద్వారా భారీ చలాన్లు వేసి వాహనదారుల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. హెల్మెట్ లేకపోవడం,సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రాఫిక్ గీతలు దాటేసారని, సిగ్నల్ జంపింగ్, అద్దాలు సరిగా లేవని, నంబర్ ప్లేట్‌ను వంచేసారని ఇలా రకరకాల సాకులు చూపించి భారీ మొత్తం వడ్డిస్తూ అదేమిటని ప్రశ్నించినవారికి గూబగుయ్యూమనిపించేలా చేయిచేసుకోవడం వంటివి జరుగుతున్నాయి. అసలు ట్రాఫిక్ విధినిర్వహణ మానేసి మొత్తం ట్రాఫిక్‌పోలీసులు ఈ చలాన్ల జారీపైనే ఎక్కువ దృష్టిపెడుతున్నారు. ఫలితంగా నగరంలోని అనేక కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు కూడా ఎక్కువ కనిపిస్తున్నాయి. ట్రాఫిక్ రద్దీ సమయాల్లో అసలు అక్కడ కనిపించని కానిస్టేబుళ్లు, ఎస్ఐలు చలాన్లను వసూలు చేయడం కోసం అయితే బారికేడ్లు తామే సొంతంగా జరుపుకుంటూ రోడ్లపై కనిపిస్తుంటారు. ట్రాఫిక్ విధులు మానేసి ఇలా ఏకపక్షంగా వడ్డిస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు ఫిర్యాదులు చేస్తున్నారు.

శ్రావణలక్ష్మీ రావమ్మా...

- ఆలయాలకు కొత్త శోభ-మోగనున్న మేళతాళాలు

- నేడు వరలక్ష్మి వ్రతమహోత్సవం

చిక్కడపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త : "పద్మాసనే పద్మాకరే సర్వ లోకైక పూజితే..నారాయణ ప్రియదేవి సుప్రీత భవ సర్వదా" అంటూ శ్రావణ మాసంలో శ్రీమహాలక్ష్మి ఇంటింటా ఆహ్వానించుకుని హైందవ సాంప్రదా య పద్ధతిలో దేవిని అష్ట అయిశ్వరార్థాం ఆరాధించ డం పరిపాటి. తెలుగు వారి చాంద్రామాసం ప్రకారం 5వ మాసమైన శ్రావణ మాసం ప్రారంభం కావడంతో ప్రముఖ ఆలయాలన్నీ కొత్తశోభను సంతరించుకున్నాయి. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి జన్మ నక్షత్రం శ్రవణం. క్షీరసముద్ర రాజతనయ శ్రీలక్ష్మీదేవి కటాక్షం పొందడానికి శ్రావణాన్ని మించిన శుభతరుణం లేదని స్కంద పురాణం పేర్కొంటోంది. మహిళలు శ్రావణానికి అత్యంత ప్రాధాన్యతమిస్తారు. విజ్ఞాన దేవుడైన హయగ్రీవుడు, జగదానందకారకుడు కృష్ణపరమాత్మ జన్మించింది కూడా ఈ మాసంలోనే. రక్షాబంధన్, మంగళ గౌరీవ్రతాలు, వరలక్ష్మి వ్రతం, దామోదర, లలిత ఏకాదశివచ్చేది కూడా ఈ సమయంలోనే.

వరలక్ష్మీ వ్రత కథ : అక్షింతలు చేతిలో వేసికొని, కథ భక్తి శ్రద్ధలతో చదవండి/వినండి సూత మహాముని శౌనకుడు మొదలైన మహర్షులని చూసి ఇలా అన్నాడు. 'ఓ మునీశ్వరులారా! స్త్రీలకు సర్వ సౌభాగ్యములు కలుగు వ్రతమొకటి పూర్వ శివుడు పార్వతికి చెప్పాడు దానికి చెప్తాను వినండి. ఒక రోజు కైలాస పర్వతమున శివుడు తన సింహాసనముపై కూర్చుని ఉండగా, పార్వతీదేవి ఆయనని సమీపించి, 'దేవా! లోకంలో స్త్రీలు ఏ వ్రతం చేస్తే సర్వ సౌభాగ్యములను, పుత్రపౌత్రాదులను కలిగి సుఖసంతోషాలతో ఉంటారో అటువంటి వ్రతమేదో సెలవీయండి' అని అడగ్గా పరమేశ్వరుడిలా చెప్పాడు. 'ఓ దేవి! స్త్రీలకు పుత్ర పౌత్రాది సంపత్తులనిచ్చే వ్రతం ఒకటి ఉంది. దాని పేరు వరలక్ష్మి వ్రతం. ఆవ్రతాన్ని శ్రావణ మాసంలో శుక్లపక్ష పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం రోజు చేయవలెను.

పార్వతీదేవి! నాథా! : ఆ వరలక్ష్మివ్రతము ఎలా చేయాలి ఏ దేవతను పూజించాలి? ఏ విధంగా చేయాలి? దీనినెవరైనా ఇంతకు ముందు చేశారా? ఆ వివరములన్ని చెప్పండి అని అడగడం శివుడు పార్వతీదేవిని చూసి 'ఓ కాత్యాయనీజీ! వరలక్ష్మి వ్రత విశేషాలు చెప్తాను విను. పూర్వము మగధ దేశమున కుండినమనే ఒక పట్టణము ఉంది. ఆ పట్టణము నిండి బంగారు ప్రాకారములు, బంగారు గోడలు కల ఇళ్ళు ఉన్నాయి. అందులో చారుమతి అనే ఒక బ్రాహ్మణ స్త్రీ ఉంది. ఆమె పతియే ప్రత్యక్షదైవముగా భావించి, తెల్లవారుజామునే లేచి, స్నానము చేసి పతి దేవుని పూవులతో కొలిచి, ఆ తర్వాత అత్తమామలకు అవసరమైన అనేక సేవలు చేసి, ఇంటి పనులన్నీ, ఓర్పుతో నేర్పుతో చేసుకుంటుండేది. అందరితో మితంగా కాని ప్రియంగా మాట్లాడుతుండేది. గయ్యాళిగా కాకుండా, ఇంత అణకువగానున్న ఆ మహాపతివ్రతను చూసి మహాలక్ష్మికి ఆమెపై అనుగ్రహం కలిగింది. నాటి నుంచి చారుమతితో సహా వారందరూ క్రమం తప్పంకుండా ప్రతి సంవత్సరం ఈ పూజ చేస్తూ పుత్రపౌత్రాది వృద్ధి కలిగి, ధన కనక వస్తు వాహనములు కలిగి, సుఖ సంతోషాలతో ఉన్నారు. కావున ఓ పార్వతి ఈ ఉత్తమమైన వ్రతమును చేస్తే, అలా ఎదుటి వారికి చెప్పి చేయిస్తే సర్వ సౌభాగ్యములు కలిగి శుభంగా ఉంటారు. ఈ కథను విన్నవారికి, చదివిన వారికి కూడా వరలక్ష్మి ప్రసాదము వల్ల సకల కార్యములు సిద్ధించును అన్నాడు పరమశివుడు. సూత మహాముని శౌనకుడు మొదలగు వారితో మునులారా విన్నారుగా చారుమతి ఎదుటివారి మంచి కూడా ఎలా కోరిందో....ఎదుటి మనిషికి మంచి కలగాలని కోరుకుంటే అమ్మవారు ఇంకా ప్రసన్నురాలై మీరు కోరుకుండానే మీకు మంచి చేస్తుంది...అన్నారు. వరలక్ష్మి వ్రతకల్పము సమాప్తం...కథాక్షతలు అమ్మవారిపై వేసి, మీమీద వేసుకుని, మిగతావారి పై వేయండి.

శ్రావణమాసంలో ఒంటిపూట భోజనం : శ్రావణ మాసంలో ఒంటిపూట భోజనం చేయాలనీ...పగలు నిద్రించకూడదని శాస్త్రం చెబుతోంది. పూజలు...నోములు జరుపుకునే వారు తప్పనిసరిగా ఈ నియమాన్ని పాటించవలసి ఉంటుంది. శ్రావణ మాసం శ్రీమన్నారాయణుడికి అత్యంత ప్రీతికరమైనది. అందువల్ల ఈ మాసం లక్ష్మీదేవికి కూడా ఎంతో ఇష్టమై నది. చాంద్రమానం ప్రకారం శ్రావణం మాసం వస్తుంది. ఈ మాసంలో చంద్రుడు..శ్రావణా నక్షత్రంలో ఉంటాడు కనుక, శ్రావణమాసమనే పేరు వచ్చింది. సాధారణంగా క్ష్మీనారాయణులను...పార్వతీ పరమేశ్వరులను పూజిస్తూ వస్తున్నప్పటికీ, ఈ మాసంలో వారి ఆరాధన వలన లభించే ఫలితం మరెన్నో రెట్లు అధికంగా ఉంటుంది. ఇక ఈ మాసంలో వారి ఆరాధన వలన లభించే ఫలితం మరెన్నో రెట్లు అధికంగా ఉంటుంది. ఇక ఈ మాసంలో ఏ దైవానికి ఇష్టమైన రోజున ఆ దైవాన్ని ఆరాధించడం ప్రత్యేకంగా కనిపిస్తుంది. సోమవారం రోజున శివుడికి పూజాభిషేకాలు నిర్వహించడం, మంగళవారం రోజున పార్వతీదేవిని మంగళగౌరిగా ఆరాధించడం వలన ఆయురారోగ్యాలు.. సంతాన సౌభాగ్యాలు కలుగుతాయి. ఇక శుక్రవారం రోజున లక్ష్మీదేవిని..శనివారం రోజున శ్రీమహావిష్ణువును సేవించడం వలన సకల సంపదలు..శుభాలు కలుగుతాయి. అందువలన శ్రావణ మాసంలో నియమనిష్ఠలను పాటిస్తూ లక్ష్మీనారాయణుల ను.. పార్వతీ పరమేశ్వరులను పూజించాలి..వారి కృపాకటాక్షాలతో జీవితాన్ని పుణ్యప్రదం చేసుకోవాలి.

గోపూజలు : శ్రీకృష్ణుడు భూమి మీద అవతరించిన పుణ్యమాసం కావడంతో గోపూజలకు కూడా ప్రత్యేకత ఉంది. శ్రావణంలో గోవును ఆరాధించిన వారు ప్రత్యక్షంగా తననే ఆరాధించినట్లు భావిస్తానని, గోకులంలో నందునికి స్వయంగా శ్రీకృష్ణుడే తెలిపాడు. లోయర్‌ట్యాంక్ వద్ద నున్న గోషాలలో ఈ మానమంతా ప్రతి మంగళవారం, శుక్రవారాలు, ఇతర పర్వదినాల్లో విశిష్ట పూజలు జరుగుతాయి.

వరలక్ష్మీ వ్రతం : పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం (ఆగస్టు 05వతేదీ) దీనిని ఆచరించాలి. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల వారికి లక్ష్మీకటాక్షం లభిస్తుందని శివుడు పార్వతికి తెలిపాడు.ఇంటి దగ్గర వసతి లేకపోతే ఆలయాల్లో జరిగే సామూహిక వ్రతాల్లో పాల్గొనడం ఎంతో మంచిది.

లక్ష్మీ ఆరాధన చేయాలి-బ్రహ్మశ్రీ హనుమంతరాయశర్మ : 'నభోమాసే ఇందువాసరే లక్ష్మీపూజాంకుర్యాత్' అని శాస్త్ర వచనం. దానికనుగుణంగా ఇందువాసరం అంటే..సోమవారం లక్ష్మీపూజలు చేయడం అత్యంత శ్రేయస్కరం. మంగళ, శుక్రవారాలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చేవారు..శ్రావణంలో సోమవారాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని కల్యాణానందన పీఠం అధిపతి, బ్రహ్మశ్రీ గుదిబండి హనుమంతరాయశర్మ అన్నారు.

చార్మినార్, గోల్కొండ కోటకు నేటి నుంచి 15 వరకు ఉచిత ప్రవేశం

చార్మినార్, ఆగష్టు 4, ప్రభాతవార్త : ఆజాదీకి అమృత్ మహోత్సవాలు సందర్భంగా ఆగష్టు నెల 5 నుంచి 15వ తేదీ వరకు చారిత్రక చార్మినార్, గోల్కొండ కోటను తిలకించటానికి వచ్చే పర్యాటకులకు ఉచిత ప్రవేశాన్ని కల్పిస్తున్నట్లు ఎఎస్ఐ అధికారులు వెల్లడించారు. భారత దేశ పర్యాటకులతో పాటు విదేశీ సందర్శకులు సైతం పది రోజుల పాటు ఉచితంగా చార్మినార్, గోల్కొండ కోటను తిలకించవచ్చును.

సికింద్రాబాద్ లాడ్జిలో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అడ్డగుట్ట, ఆగస్టు 4, ప్రభాతవార్త : అప్పుల బాదతో ఓ యువకుడు లాడ్జిలో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వరంగల్ జిల్లాకు చెందిన మామిడి కుమారస్వామి కుమారుడు మామిడి లక్ష్మిసాయి(22) గత 31న సికింద్రాబాద్ పరిధిలోని రెజిమెంటల్ బజార్ గురుద్వార ఆలయాలనికి ఎదురుగా ఉన్న లోటాస్ గ్రాండ్ లాడ్జిలోని 4వ అంతస్తులో ఉన్న 418 గదిని అద్దెకు తీసుకున్నాడు. ఇదిలా ఉండగా గురువారం మధ్నాహ్నాం గదిలో నుంచి దుర్వాసన వ్యాపించడంతో లాడ్జి నిర్వాహకులు గోపాలపురం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశిలించగా లాడ్జి బాత్‌రూంలో హ్యాంగర్‌కు బైండింగ్ వైరుతో ఉరివేసుకొని వేలాడుతూ లక్ష్మిసాయి కనిపించాడు. అతని జేబులో సూసైడ్ నోటును పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. తాను ఆర్థిక ఇబ్బందులో ఆత్మహత్య చేసుకుంటున్నానని రాసి ఉంచి మృతి చెందాడు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై తేజశ్వి దర్యాప్తు చేస్తున్నారు.

కళ్లల్లో కారం కొట్టి మహిళ మెడలోంచి గొలుసుచోరీ

హయత్‌నగర్, ఆగస్టు 4, ప్రభాతవార్త : అద్దెకోసం గదిని చూపమంటూ వచ్చిన వ్యక్తి మహిళ కళ్లల్లో కారం కొట్టి 2.8 తులాల బంగారు గొలుసును లాక్కుని పరారయిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... మన్సూరాబాద్ డివిజన్ బాలాజీనగర్ ప్లాటు నెంబరు 182/5లో సంద్ర నగేష్, అతని భార్య శిరీషలు నెలరోజుల క్రితం అద్దెకు దిగారు. ఈనెల 4న ఉదయం 11 గంటలకు గుర్తుతెలియని వ్యక్తి అదేఇంట్లోని మరో పోర్షన్‌లో అద్దెకు ఉంటానంటూ ఇల్లు చూపమని శిరీషను అడిగాడు. ఇంటి యజమాని లేరని చెబుతూ తన వద్ద ఉన్న తాళం చెవితో అతనికి ఇంటిని చూపించి తిరిగి తాళం వేస్తుండగా... ఆగంతకుడు శిరీష కళ్లల్లో కారంకొట్టి ఆమె మెడలోని లక్షన్నర విలువైన 2.8 తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కుని బైక్‌పై పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆకాశానంటిన పూల ధరలు

- కనకాంబరం కేజీ రూ. 1 వేయి

- రైతుల వద్ద తక్కువ ధరకు కొని, పెంచి అమ్ముతున్న వ్యాపారులు

- ఇబ్బందుల్లో కొనుగోలుదారులు



మెహిదీపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త : పూల ధరలు ఆకాశానంటాయి. ఏ పూలను కొందామన్నా కొనలేని పరిస్థితి నెలకొంది. రైతుల వద్దనుంచి అతి తక్కువ ధరలకే వ్యాపారులు పూలను విక్రయించి ఆమాంతం పెంచి అమ్ముతుండడంతో కొనుగోలుదారులు అయోమయానికి గురవుతున్నారు. మూడు, నాలుగు కేజీలు కొందామనుకున్న వారు సైతం చేసేదేమిలేక కేజీ, కేజీన్నరతోనే సరిపెట్టుకుంటున్నారు. శుక్రవారం వరలక్ష్మివ్రతాన్ని పురస్కరించుకొని గురువారం గుడిమల్కాపూర్ పి. ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లో పూల ధరలు ఆకాశానంటాయి. మామూలు సమయంలో ఏమాత్రం రేటు పలకని బంతి, చామంతి, గులాబీ, టైగర్‌రూబీ, కనకాంబరాలు, మల్లెపూల ధరలు వరలక్ష్మివ్రతం సందర్భంగా మూడింతలు పెరిగాయి.

తెలంగాణ, ఆంధ్రా ఇతర రాష్ట్రాల నుంచి పూలు : గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌కు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణతో పాటు ఆంధ్రా ప్రాంతాలనుంచి సైతం పూలు వచ్చాయి. బంతి, టైగర్‌రూబీ పూలు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణలోని చేవెళ్ల, మోయినాబాద్, శంషాబాద్ ప్రాంతాలనుంచి రాగా, చామంతి, గులాబీ, కనకాంబరాలు, మల్లెపూలు ఆంధ్

యూనివర్సిటీ కాంట్రాక్టు సిబ్బందికి అండగా ఉంటాం - డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీలోని హాస్టల్స్, మెస్‌లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించేలా కృషి చేయాలని ప్రొగ్రెసివ్ కాంట్రాక్టు, క్యాసువల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. యూనియన్ అధ్యక్షురాలు పద్మ నేతృత్వంలో గురువారం సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో కలసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. సుమారు 20 హాస్టల్స్, మెస్సుల్లో 375 మంది సిబ్బంది పని చేస్తున్నారని, ఉద్యోగ భద్రతను కల్పించి వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని వారు పద్మారావు గౌడ్‌ను కోరారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ యూనివర్సిటీ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తామని, వారి సమస్యలను అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు.

పద్మారావు గౌడ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న యూనివర్సిటీ సిబ్బంది

ఈ నెల 7న ఉచిత ప్లాస్టిక్ సర్జరీ వైద్యశిబిరం

గన్‌ఫౌండ్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త : సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ఫ్రీమేసన్‌షన్-లాడ్జ్‌మోర్ ల్యాండ్-25 సంస్థప్రతినిధులు జి.జి.చౌదరి, సత్యాజిత్, తూల్జాపూర్‌కర్, అల్తాఫ్ అహ్మద్‌లు పేర్కొన్నారు. గురువారం గోషామహల్ బారాదారి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నిర్వహించి వైద్యశిభిరంలో సుమారు 400 మంది పేద రోగులకు ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని వారు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థ నేతృత్వంలో అనేక దేశాలల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రచారానికి దూరంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల7వ తేదిన దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రిలో ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీ వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుట్టకతో వచ్చిన అవయలోపాలు, కాలినగాయాలు, కాళ్లు, చేతులు, వేళ్లు వంకర ఉన్న వాటిని ఈ వైద్యశిభిరంలో గుర్తించి శ్రస్తచికిత్సలు చేస్తామని మాజీ ప్లాస్టిక్ సర్జరీ విభాగం హెచ్‌ఓడి డాక్టర్ సుధాకర్ తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేత

హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : రోటరి క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్, సేవా యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాగ్ అంబర్‌పేటకు చెఇందిన ఇరువురు పేద మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణి జరిగింది. ఏలాంటి ఆధారం లేని మహిళలకు కుట్టుమిషన్‌లను అందించి ఆ సంస్థలు అపన్నహస్తంగా అదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ కుట్టు మిషన్‌లు పొందిన మహిళలు జీవనోపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని అకాంక్షించారు. త్వరలో మరికొంత మంది పేద మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచమ్మగుడి బస్తీ ప్రతినిధి స్టార్ రమేష్, అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వార్కల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న కృష్ణ

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

అడ్డగుట్ట, ఆగస్టు 4, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జిహెచ్‌ఎంసి, హర్బన్ బయోడైవర్ సిటీ విభాగం అడిషనల్ కమిషనర్ వి.క్రిష్ణ తెలిపారు. హరిత హారంలో భాగంగా గురువారం మహేంద్రహిల్స్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన హరిత హార ం కార్యక్రమంలో భాగంగా అయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. చెట్లను నాటడంతో పాటు వాటి ఎసంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్,పల్లవి గ్రూప్ విద్యా సంస్థల చైర్మన్ కొమురయ్య, ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ యశస్వీ మల్క,ప్రిన్సిపాల్ నందిత సుంకర, వైస్ ప్రిన్సిపాల్ ఐ సుదా, హెచ్‌ఎం ప్రీతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు విద్యార్థుల చేత హరితహారం ప్రతిజ్ఞ చేయించారు.

మొక్కలు నాటుతున్న అడిషనల్ కమిషనర్ క్రిష్ణ

విద్యుత్ సమస్యలు తీర్చండి : కార్పొరేటర్ జితేందర్‌నాథ్

అల్వాల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ డిఇకి వినతిప పత్రం సమర్పించారు. లాల్‌బజారు సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో డిఇ సురేంద్రనాథ్‌ను కార్పొరేటర్‌తో పాటుగా టిఆర్ఎస్ నేతలు కలవడం జరిగింది. డివిజన్ పరిధిలో నూతనంగా కాలనీలు వెలిసిన నేపథ్యంలో విద్యుత్ సమస్యలు కొంత వరకు ఉన్నాయని జితేందర్‌నాథ్ వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లు సంఖ్యను పెంచడంతో పాటుగా సింగ్ ఫేజ్ లైన్లను త్రీ ఫేజ్‌గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఇ నాగరాజు టిఆర్ఎస్ నేతలు బొబ్బిలి సురేందర్ రెడ్డి, అనీల్ కిషోర్, శ్రావణ్, భగీరథ తదితరులు పాల్గొన్నారు.

డిఇకి వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్

అధ్యాపకులకు సర్వీస్ రూల్స్ పెట్టాలి : టిఎల్ఎఫ్ డిమాండ్

సైఫాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : ప్రైవేటు కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు సర్వీస్ రూపల్స్ పెట్టాలని, వారి జీతభత్యాలు, ఉద్యోగ భద్రత, ఇ ఎస్ఐ, పిఎఫ్ అన్ని కళాశాలల్లో అమలు జరిగేలా చూడాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టిఎల్ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఫోరం ప్రతినిధి బృందం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రికి వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పి. మురళిమనోహర్, ప్రధాన కార్య దర్శి యూ.సిద్ధేశ్వర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్య క్షుడు డా.యాదయ్య తదితరుల మాట్లాడుతూ పై డిమాండ్లు ప్రైవేటు కళాశాలలో అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఛైర్మన్‌ను కోరారు. ఇటీవల బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళశాలలో న్యాయం అధ్యాపకులకు రావా ల్సిన ఇఎస్ఐ, పిఎఫ్, జీతభత్యాలు యుజిసి, ఓయూ నిబంధనల ఉల్లంఘనల విషయంలో బోధనే తర డైరెక్టర్, ఎఓలు అధ్యాపకులను అవమానించడం తప్పని చెప్పినందుకు దశాబ్దాకాలానికిపైగా సంస్థ అభివృద్ధికి కారకులైన అధ్యాపకులని కూడా చూడకుండా డైరెక్టర్, యాజమాన్యం అక్రమంగా తొలగించిన ప్రిన్సిపల్, అధ్యాపకులకు న్యాయం చేయాలని వారు కోరారు.

ప్రొఫెసర్ లింబాద్రికి వినతి పత్రాన్ని అందజేస్తున్న టిఎల్ఎఫ్ నాయకులు

శాంతినగర్ బస్తీలో దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అధికారులతో పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో స్థానిక శాంతినగర్‌లో డ్రైనేజీ సమస్యలపై అధికారులతో కలిసి అంబర్‌పేట నియోజకవర్గం టిఆర్ఎస్ సీనియర్ నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతి న పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఫరీద్, వాటర్‌బోర్డు మేనేజర్ రోహిత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అధికారులతో కలిసి సమస్యలను తెలుసుకుంటున్న దూసరి శ్రీనివాస్‌గౌడ్, అధికారులు

మానవత్వం పరిమళించిన మహాకవి జంధ్యాల పాపయ్యశాస్త్రి

చిక్కడపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త : కవిత్వంలో కరుణరసం నింపి, సమాజ హితానికి నడుంబిగించిన మహాకవి జంధ్యాల పాపయ్యశాస్త్రి అని తెలంగాణ పౌర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావులు మధురస్మృతుల కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త జం ధ్యాల పాపయ్యశాస్త్రి(కరుణశ్రీ) జయంతి కార్యక్రమం గానసభ అధ్యక్షులు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అయాచితం శ్రీధ ర్ పసంగిం చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రఘుశ్రీ, ప్రముఖ గాయకుడు చింతలపూడి త్రినాథరావు, మహిళా కాంగ్రె స్ నాయకుడు ఎస్.శ్రీమణి, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర భంగా అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో శాంతి వర్ధిల్లాలని, నైతిక విలువలు పరిరక్షించబడాలని, మానవాళి దు:ఖం నుంచి బయటపడి సుఖ: సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ తన కవిత్వంతో ఎన్నో ఖండకావ్యములను వెలువరించిన మహాకవి కరుణశ్రీ అని అన్నారు. 20వ శతాబ్దంలో బాగా జనాదరణ పొందిన తెలుగు కవులలో జంధ్యాల పాపయ్యశాస్త్రి ఒకరని, ఆయన రచనల్లో సులభమైన శైలిలో, సమకాలీన ధోరణిలో, చక్కని తెలుగు నుడికారంతో వినసొంపుగా ఉంటుందన్నారు. కరుణ రస ప్రధానంగా కవితలు రాసి 'కరుణశ్రీ' గా పేరును సంపాదించారన్నారు. నేటికి ప్రజల్లో కరుణశ్రీ పద్యాలు ఎంతో ఆదరణ పొందాయన్నారు.

నివాళులు అర్పిస్తున్న డాక్టర్ అయాచితం శ్రీధర్

స్తంభాలకు వైర్లు, లైట్లు అమర్చండి - కార్పొరేటర్ రోజాదేవి

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 4, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ వార్డ్ కార్యలయంలో ఎలక్ట్రికల్ డిఈ స్వప్నతో కలిసి వివేకానందనగర్ డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో డివిజన్ పరిధిలో బస్తీలు, కాలనీలలో పర్యటించి సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయమై తెలుసుకోవడం జరిగిందన్నారు. పట్టణ ప్రగతిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్తంబాలకు వైరింగ్, స్ట్రీట్ లైట్లు త్వరగా వేయాలని ఆదేశించారు. మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావు, ఏ ఈ సాయిమృదుల, భద్రయ్య, చారి, బ్రహ్మ, తేజ, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న రోజాదేవి

శ్రీరాముడికి సమర్పించే పాదుకలను దర్శించుకున్న బండ కార్తిక చంద్రారెడ్డి

తార్నాక, ఆగస్టు 4, ప్రభాతవార్త : అయోధ్య శ్రీరాముడికి సమర్పించే పాదుకల దర్శనాన్ని తార్నాక చౌరస్తాలోని గణేష్ టెంపుల్‌లో రామ భక్తులు చల్ల శ్రీనివాస్ శాస్త్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో శ్రీరాముడి పాదుకలను భక్తులు దర్శించుకున్నారు. నగర మాజీ మేయర్ బండ కార్తికచంద్రారెడ్డి, బిజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి పాదుకలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

దళితుల జీవితాల్లో వెలుగు నింపుతున్న దళిత బంధు పథకం - ప్రభుత్వవిప్ గాంధీ

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 4, ప్రభాతవార్త : దళితబంధు పథకం ద్వారా దళితుల జీవితాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ వెలుగు నింపుతున్నారని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్‌కి చెందిన ఉన్నతి స్వరూప, మహాత్మనగర్‌కి చెందిన శంకర్‌లకు మంజూరైన కార్లను గురువారం ప్రభుత్వవిప్ గాంధీ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారిగా దళితబంధు పథకం పూర్తి స్థాయిలో అమలు అవుతుందాన్నారు. ఈ సంవత్సరంలో 2వేల మంది లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బాంధవుడని దళితబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దళిత బంధు పథకం ద్వారా వంద మంది లబ్ధిదారులకు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. లబ్ధి పొందిన వారు ఎన్నుకున్న రంగాలలో మరింతగా రాణించి ఉన్నతి సాధించాలని, వారి కుటుంబాలలో వెలుగులు నిండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, కాశినాథ్‌యాదవ్, జి.శ్రీనివాస్, శివరాజ్‌గౌడ్, మోజేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుని అభినందిస్తున్న గాంధీ

ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి -రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త : రాబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించాలని రాజ్యసభసభ్య డు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ. వినయ్‌కుమార్ నేతృత్వంలో గాంధీనగర్ డివిజన్‌కు చెందిన బిజెపి, బిజెవైఎం నేతలు పెద్దసంఖ్యలో ఢిల్లీకి స్టడీ టూర్‌కు వెళ్తిన విషయం తెలిసిందే. ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జరిగే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపును అందుకుని ప్రతి ఒక్కరు తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేయడంతో మొబైల్ ఫోన్‌లో ప్రొఫైల్ పిక్‌గా జాతీయ జెండాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హర్‌ఘర్ తిరంగా అంశంపై కూడా చర్చించారు. అనంతరం నేతలకు, కార్యకర్తలకు అల్పాహార విందును ఏర్పా టు చేశారు. ఈ సందర భంగా డాక్టర్ లక్ష్మణ్‌ను ఆయన అధికారిక నివాసం లో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్య క్రమంలో బిజెపి నేతలు ఉమేశ్, అరుణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న గాంధీనగర్ బిజెపి నేతలు

సుబాన్‌పురా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

అప్జల్‌గంజ్, ఆగస్టు 4, ప్రభాతవార్త : ప్రపంచ తల్లిపాలవారోత్సవాలను పురస్కరించుకుని గురువారం సుబాన్‌పురా అంగన్‌వాడి కేంద్రంలో తల్లులతో కలిసి తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిసి ప్రాజెక్టు అధికారి జయశ్రీ మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలకు తల్లి పాలను పట్టినప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్సు కరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి, ఆశవర్క్స్, మహిళలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ పున:నిర్మాణ పనులు ప్రారంభం

సికింద్రాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : సీతాఫల్‌మండి శ్రీనివాస్‌నగర్‌లోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయం పున:నిర్మాణ ప్రత్యేక పూజలు ఘ నంగా గురువారం ఘనంగా జరిపారు. నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యాక్రమంలో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం

చిక్కడపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త : ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతి వద్దు, మట్టి గణపతి ముద్దు' అని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ జోన్, ముషీరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున చేస్తున్న ప్రచారంలో భాగంగా గురువారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతి వద్దు-మట్టి గణపతి ముద్దు', 'మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం' అని ఈవో లక్ష్మారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కోరారు.

స్థలాన్ని కాపాడాలని సీసీపి దేవేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలి - కొంతం దీపిక

అడ్డగుట్ట, ఆగస్టు 4, ప్రభాతవార్త : మోండా డివిజన్ పాట్ మార్కెట్ వచ్చే ప్రజల సౌకర్యార్థం గతంలో ఏర్పాటు చేసిన మూత్రశాలల స్థలాన్ని ఓ వ్యక్తి తొలగించి ఆక్రమించుకున్నాడని, ఆ స్థలాన్ని జిహెచ్‌ఎంసి స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా మోడ్రన్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక గురువారం జిహెచ్‌ఎంసి ఛీఫ్ సిటీ ప్లానర్ దేవేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

కంటోన్మెంట్, ఆగస్టు 4, ప్రభాతవార్త : పేదలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆషాడమాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీ దేవీ నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించిన భక్తుల వడి బియ్యంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించార. ఈ సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రామారావు, దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, ప్రేమ్, నరేందర్, నర్సింహ్మ, జహింగీర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి

హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం అమీర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను వెస్ట్ మారెడ్‌పల్లిలోని ఆయన నివాసం వద్ద కలిసి తమ కాలనీలోని పలు సమస్యలను విన్నవించారు. ప్రధానంగా పార్కును అభివృద్ధి చేయడంతో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు అవసరమైన క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేయాలని, కాలనీలో రహదారుల వెంట ఉన్న చెత్తను సక్రమంగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ కాలనీలో రోడ్డు మంజూరైనప్పటికి పనులు ప్రారంభిచలేదని మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి వెంటనే జోనల్ కమీషనర్ రవికిరణ్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శివరాజ్, సభ్యులు ప్రకాష్ అగర్వాల్, రాజగోపాల్ మందన్న, రాధ, రవీంద్రరాజన్, రామకృష్ణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూతురు నరసింహా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ ఇంట్లో పూసిన బ్రహ్మకమలం

నార్సింగి, ఆగస్టు 4, ప్రభాతవార్త : పుష్పాలలో చాలా అరుదైన, ఏడాదికి ఒకేసారి పూసే బ్రహ్మకమలం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ ఇంటి ఆవరణలో గురువారం తెల్లవారు జామున విరగబూసింది. చీకట్లో వెలుగులు విరజిమ్ముతూ చూపరుల మనస్సులను విశేషంగా ఆకర్షించింది. అరుదైన ఈ పుష్పాన్ని ఇరుగుపొరు గు జనం తరళి వచ్చి చూసి పరవశించి పోయారు. మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ భక్తిశ్రద్ధలతో బ్రహ్మకమలం పుష్పానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పుష్పాలలో చాలా అరుదైనది బ్రహ్మకమలం అని ఈ పుష్పం మా ఇంట్లో పూయడం చాలా ఆనందంగా ఉందన్నారు. బ్రహ్మ కమలం అంటే బ్రహ్మ కూర్చునే పువ్వు అనే అర్థం అని, హైందవ సంప్రదాయంలో దీనికి చాలా విశిష్టత ఉందని తెలిపారు. ఈ పుష్పం మన జనరణ్యంలో చాలా తక్కువగా కనిపిస్తుందని, ఇంతటి ప్రత్యేకత గత పుష్పం మా ఇంటి ఆవరణలో పూయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

ఏడాదికి ఒకేసారి పూసే అరుదైన బ్రహ్మ కమలం పుష్పంను చూపిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్

కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి

కంటోన్మెంట్, ఆగస్టు 4, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్ బోర్డులో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయని బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. గురువారం 8వ వార్డు సరస్వతీ నగర్ కాలనీ లో పర్యటించి రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి ప్రజా ఎసమఎస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె.మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామన్నారు. కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టడం లేదన్నారు. కనీసం తాగేందుకు కూడా మంచినీరు సరఫరా చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు బిజెపి అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు శ్రీకాంత్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న రామక్రిష్ణ

హరితహారంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 4, ప్రభాతవార్త : కెసిఆర్, కెటిఆర్‌ల ఆదేశానుసారం శేరిలింగంపల్లి శాసనసభ్య లు అరెకపూడి గాంధీ పిలుపు మేరకు హరితహారం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ

సమాజ హితం కోసం ఎన్నో సేవలు చేసిన మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : ప్రభుత్వవిప్ గాంధీ

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 4, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని రాక్షాపుల్లర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు బాపులే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ ఉబ్బాబు జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలను జాతీయ దళిత సేన చైర్మన్ డా.జె.బి. రాజు, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ చింతకింది కాశిం, జగద్గిరిగుట్ట సిఐ సైదులు, కార్పొరేటర్ రోజాదేవిలతో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని గురువారం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోఎసం పాటుపడిన మహనీయులను స్మరించుకోవడం మన విధి అని దేశంకోసం సమాజ హితం కోసం ఎన్నో సేవలు చేసిన మహానుభావుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. భావి తరాలకు స్ఫూర్తి ప్రధాతలు అని, వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. చందానగర్‌లో తన సొంత నిధులతో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎల్లమ్మబండ మహంకాళినగర్, పిజెఆర్ నగర్‌లలో విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సంజీవరెడ్డి, పెద్ద భాస్కర్‌రావు, బాబురావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గాంధీ

కుటుంబ సభ్యులతో 30 శాతం పెన్షన్‌ను అమలు చేయాలి

సైఫాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : బీమా కంపెనీలలో పనిచేసిన పెన్షనర్స్‌కు 30 శాతంతో కుటుంబ సభ్యులకు పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక మంది పెన్షనర్స్ గురువారం బషీర్‌బాగ్‌లోని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఎదుట ప్రదర్శన నిర్వహించారు. ఆల్ ఇండియా జనరల్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఇచ్చిన దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా హైదరాబాద్ రిజియన్ ఆధ్వర్యంలో అనేక మంది పెన్షనర్స్ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.విజయ్‌భాస్కర్‌రెడ్డి, నాయకులు ఎ.సంజీవరాయణ, వై.సుబ్బారావు తదిరులు మాట్లాడుతూ పెన్షన్‌ను 30 శాతంకు పెంచాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెన్షన్‌ను పెంచకపోవడంతో పెన్షనర్స్ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచుతూ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీమా ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేయాలని, ఎల్ఐసిని ప్రైవేటుపరం చేయరాదని, నిత్యావసర వస్తువులపై జిఎస్టీని రద్దు చేయాలని వారు కోరారు.పాల్గొన్నారు.

ప్రపంచ ప్రఖ్యాత మేటి గాయకుడు కిషోర్‌కుమార్

చిక్కడపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాత మేటి గాయకుడు కిషోర్‌కుమార్ అని వక్తలు పేర్కొన్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సుబ్బు మ్యుజిక్ అకాడమి అధినేత ప్రసన్న లక్ష్మి, శ్రీధరం రామసుబ్రహ్మణ్యం(సుబ్బు) ఆధ్వర్యంలో సుప్రసిద్ధ హిందీ సినీనేపథ్య గాయకుడు కిషోర్‌కుమార్ నివాళిగా ఆయన గానం చేసిన పాటలను గాయనీ గాయకులు అద్భుతంగా పాడి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనేపథ్య గాయకుడు సింహ భాగవతుల హాజరై గాయనీ గాయకులను సత్కరించి అభినందించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, కె.దుర్గాప్రసాద్, డాక్టర్ టి.వి.రావు, ఎంఎస్ఎన్.రావు, అరుణ్‌కుమార్, వేణు, రవికిషోర్, శ్రీనివాసచక్రవర్తి, డాక్టర్ సుబ్బారావు, ఎస్ఎస్.రామన్, డాక్టర్ ఎస్ఆర్‌వి .శాస్త్రి, ఉదయ్ భాస్కర్, నందిఅవార్డుగ్రహీత వివి.లక్ష్మి, సప్తస్వర గాయనీ లలితారావు, రోజా ప్రసన్నత మధిర, భాగ్యశ్రీ, మెలోడి సుధ, జానకీ, సుధా కులకర్ణి తదితరులు అద్భుతంగా గానం చేశారు.

కొడుకు చేతిలో తండ్రి దారుణహత్య

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 4, ప్రభాతవార్త : తన భార్యతో తండ్రి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని కక్ష పెంచుకున్న కొడుకు ఈ నెల 1న తండ్రిని దారుణంగ హత్య చేసిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొంపల్లి మున్సిపాలిటీ గుండ్లపోచంపల్లి అయోధ్యనగర్‌లో నివాసం ఉంటున్న మహంష్టకు చెందిన ఇరావద్ బాబు అలియాస్ బాబా(40)కు గతంలో మూడు పెళ్ళిళ్లు జరిగాయి. ప్రతి రోజు మద్యం తాగి భార్యలను వేధించడంతో ముగ్గురు భార్యలు ఇంట్లో నుంచి వెళ్ళిపోయారు. పెద్ద భార్య లక్ష్మీ కుమారుడైన అశోక్‌బాబా (19) గత 5 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో తండ్రి అప్పుడప్పుడు అశోక్ బాబా వద్దకు రాకపోకలు సాగించేవాడు. కొడుకు అశోక్‌బాబా ఇంట్లో లేనప్పుడు కోడలితో అసభ్యంగా ప్రవర్తించేవాడని తెలుసుకున్న కొడుకు తీవ్ర మనస్థాపానికి గురై ఎలాగైనా తండ్రిని చంపాలని నిశ్చయించుకున్నాడు. నిందితుడు వేసుకున్న పథకం ప్రకారం జులై 31న గుండ్లపోచంపల్లిలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి ఒసీ ఫుల్‌బాటిల్ మందు తాగించి తండ్రి అపస్మారక స్థితిలో వెళ్ళగానే మందు సీసా పగులగొట్టి గొంతులో పొడిచి, తలపై బండరాయితో మోది హత్య చేసినట్లు పోలీసులకు తెలిపాడు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

సర్వాయిపాపన్నగౌడ్ జయంతిపై సర్కారు నిర్ణయం హర్షణీయం

అఖిలభారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్

హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త : సర్దార్ సర్వాయి పాపన్నజయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని అఖిలభారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గౌడ సంఘాల జేఏసీ కోచైర్మన్ కూరెళ్ల వేములయ్యగౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 8న పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని, వేడకల నిర్వాహణకోసం గతంలో ఎన్నడూలేనివిధంగా రూ.10లక్షలను కేటాయిస్తూ బుధవారం జీవో జారీ చేయడం పట్ల గౌడ,బిసి సామాజిక వర్గాల తరపున సిఎం కెసిఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సామాజిక వర్గం ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం తాటిపన్ను రద్దుతో మొదలుకుని, హైదరాబాద్‌లో తిరిగి కల్లుదుకాణాలు తెరిపించడం, వైన్‌షాపుల్లో 15శాతం రిజర్వేషన్లు, కొత్తగా నీరాపాలసీ వరకు ఎన్నో అద్భుతమైన పథకాలను తీసుకురావడంతో గౌడ సామాజిక వర్గం జీవన స్థితిగతులు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి పూర్తి పాలకవర్గం ప్రకటింఆచలని ఆశాభావం వ్యక్తం చేశారు.

నగరంలో జరిగిన ఎగ్జిబిషన్‌లో ఆభరణాలను తిలకిస్తున్న మహిళలు

నోటు పుస్తకాల పంపిణీ

దుండిగల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా తెరాస అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు దాతల సహకారంతో రూపొందించిన నోటు పుస్తకాలను డి.పోచంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చన్నారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు రమామాధవరెడ్డి, మహేందర్‌యాదవ్, సాయియాదవ్, రాముగౌడ్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతానం కలగలేదని గృహిణి ఆత్మహత్య

చార్మినార్, ఆగష్టు 4, ప్రభాతవార్త : సంతానం కలగలేదని మనోవ్యధతో జీవితంపై విరక్తి చెంది ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం కామాటిపుర పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ రాంబాబు కథనం ప్రకారం.....పాతబస్తీ చటక్నీపుర ప్రాంతానికి చెందిన ఆది వృత్తి రీత్యా ఆటో డ్రైవర్.ఆదికి దాదాపు 10 సంవత్సరాలు క్రితం ఉమారాణితో వివాహం జరిగింది.వివాహం అయి పది సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు సంతానం కలగ లేదు.గత కొంత కాలంగా ఉమారాణి తీవ్ర మనోవ్యధతో బాధ పడుతున్నది.కాగా గురువారం భర్త ఆది ఆటో నడిపించటానికి వెళ్లి పోయాడు.భర్త వెళ్లిన వెంటనే భార్య ఉమారాణి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్యహత్యకు పాల్పడింది.భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు ఉమారాణి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత ం ఉస్మానియా మార్చరికి తరలించారు.పోస్టుమార్టం అనంతరం ఉమారాణి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ కేసును కామాటిపుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లల మాస పత్రిక తుంబిని ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

మహిళలు చదువుకుంటే కుటుంబంతో పాటు దేశం బాగుపడుతుంది - మంత్రి కొప్పుల ఈశ్వర్

నార్సింగి, ఆగస్టు 4, ప్రభాతవార్త : మానవ జీవితంలో విద్యను మించినది మరొకటి లేదని, దీంతోనే వికాసం ఉంటుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. ముఖ్యంగా మహిళలు చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం తద్వారా దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నగర శివారులోని నార్సింగి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఆయన తుంబి అనే పిల్లల మాస పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద వర్గాల వారికి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద సంఖ్యలో గురుకులాలను నెలకొల్పారరని వివరించారు. అదే విధంగా షాదీ ముభారక్, కళ్యాణ లక్ష్మీ పథకాలను కూడా ప్రవేశపెట్టడంతో బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోయాయని, అమ్మాయిలు చక్కగా చదువుకుంటున్నారని పేర్కొన్నారు. గురుకులాలలో చదువుతున్న మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలబాలికలు ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడుతుండడం, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుండడం సంతోషం కలిగిస్తుందన్నారు. మహనీయుల జీవిత చరిత్రలు, విజయగాథలు, నీతి కథలు, పెయింటింగ్స్ కార్టూన్స్‌తో కూడిన ఈ తుంబి మాస పత్రిక వంటి మ్యాగజైన్‌ను మన గురుకుల విద్యార్థులు కూడా తీసుకువస్తే బాగుంటుందన్నారు. మనిషి ప్రకృతితో కలిసి ముందుకు సాగాలని, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యతను ఈ తుంబి గుర్తు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్ రాస్ మాట్లాడుతూ..ఈ విద్యా సంస్థల్లో చదువుకున్న వాళ్లు దేశవిదేశాల్లో గొప్పగా స్థిరపడుతున్నారని నిన్ననే నలుగురు అమ్మాయిలు ఉన్నత విద్యనభ్యసించేందుకు అమెరికా వెళ్లారని తెలిపారు. సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ...తుంబి పత్రిక పుస్తక పఠనాన్ని భాషా పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు దోహద పడుతుందన్నారు. బాలబాలికలలో నిగూఢమై ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు గాను తమిళనాడుకు చెందిన శివరాజు 20 సంవత్సరాలుగా తుంబి మాస పత్రికను తీసుకు వస్తుండడాన్ని మంత్రి కొప్పుల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్ రాస్, డైరెక్టర్ హరికృష్ణలతో పాటు ఉపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థులు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టి తమ హర్షా మోదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి బోజనం చేశారు. వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తరగతి గదులను పరిశీలించారు. శుభ్రత, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ గురించి పలు సూచనలు చేసి సలహాలిచ్చారు. కార్యక్రమానికి ముందు బాలికలు ప్రదర్శించిన రేలా రేలా తెలంగాణ నేల అనే నృత్య రూపకం అందరిని అలరించింది.

రూ.5కోట్లతో మోడల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు

నిజాంపేట్, ఆగష్టు 4 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి బాచుపల్లిలో సీఎస్ఆర్ నిధులు సుమారు రూ. 5కోట్లతో నిర్మిస్తున్న మోడల్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఎమ్మెల్యే వివేకానంద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అదునాతన హంగులతో తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మోడల్ పోలీస్ స్టేషన్ రూపుదిద్దుకుంటుందన్నారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని వారి సమ్మకాన్ని నిలబెట్టే విధంగా పోలీస్ వ్యవస్థ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ. నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు ఆగం రాజు, కొలన్ వీరేందర్‌రెడ్డి, నాయకులు మారయ్య, వేణుయాదవ్, శ్రీకర్‌గుప్త, తదితరులు ఉన్నారు.

నేడు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో వరలక్ష్మీ పూజ

చార్మినార్, ఆగష్టు 4, ప్రభాతవార్త : శ్రావణ శు క్రవారం సందర్భంగా ఈ నెల 5వ తేదీ చార్మి నార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో వరలక్ష్మీ పూజను నిర్వహించనున్నట్లు మందిరం ట్రస్టీ శశికళ తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటలు నుంచి రాత్రి 12 గంటలు వరకు అమ్మవారికి ప్రత్యే క పూ జలు, అభిషేకాలు జరుగుతాయని ఆమె తెలియజేశారు. కాగా వరలక్ష్మీ పూజ సందర్భంగా మంది రాన్ని అందంగా అలంకరించారు.

సైక్లింగ్ ఆరోగ్యకరం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, ఆగస్టు 4 ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించనున్న 75కిమీల సైకిల్ రైడ్ పోస్టర్‌ను గురువారం మేడ్చల్ జిల్లా తెరాస అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సైక్లింగ్ చేయడం ఆరోగ్యకరం అన్నారు. 75వసంతాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల క్రిష్ణయాదవ్, కాసాని వీరేష్‌ముదిరాజ్, సైక్లింగ్ గ్రూప్ సభ్యులు నండునూరి రవీందర్, భీమ్‌సింగ్, గడీల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా ఆముక్తమాల్యద నృతరూపక ప్రదర్శన

రవీంద్రభారతి, ఆగస్టు 4 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీరాధిక సంగీత నృత్య అకాడమీ 25 వసంతాల రజతోత్సవ సంబరాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అకాడమీ పూర్వ, ప్రస్తుత విద్యార్థులచే ఆముక్తమాల్యద (గోదాకళ్యాణం) నృత్యరూపకం, కూచిపూడి నృత్యప్రదర్శనలు అద్భుతంగా కన్నులపండువగా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధిపతి రమణీ సిద్ధి విలేకరులకు తెలిపారు. ఈ నెల 6 శనివారం ఉదయం 9గంటల నుండి భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన నిర్వహించే ఈ రజతోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, గౌరవ అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వేణుగోపాలాచారి, ఆత్మీయ అతిథులుగా ప్రముఖ సినీనటి సబిత, నాట్యగురువు పసుమర్తి వెంకటేశ్వరశర్మ, బాలా త్రిపుర సుందరి, ఎం.కామేశ్వరి, భాగవతుల సేతురాం, వనజా ఉదయ్, కృష్ణకుమారి, సంధ్య తదితరులు పాల్గొంటారని, అధికసంఖ్యలో సంగీత కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాలను ఆసాంతం తిలకించి విజయవంతం చేసి కళాకారులను ప్రోత్సహించి ఆశీర్వదించాలని రమణి కోరారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధరంచంద్ తాహెల్ మృతి

చార్మినార్, ఆగష్టు 4, ప్రభాతవార్త : చార్మినార్ నియోజక వర్గం ఘాన్సీబజార్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధరమ్ చంద్ తాహెల్ (87) మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ధరమ్ చంద్ తాహెల్‌కు గురువారం పల్స్‌డౌన్ అవ్వటంతో సోమాజిగూడలో ఉన్న తన రెండవ కుమారుని నివాసంలో చనిపోయారు. ఆయన మరణ వార్త తెలియగానే టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్, కాంగ్రెస్ నాయకులు ఓంప్రకాష్ శర్మ, జమీల్, పి.రాజేష్ కుమార్ (రాహుల్), రహీంలు కలిసి ధరమ్‌చంద్ తాహెల్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని కప్పి పుష్పాంజలి, ఘటించారు. ధరమ్‌చంద్ తాహెల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,పాతతరం నాయకులలో ప్రముఖుడైన ధరమ్‌చంద్ తాహెల్ ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని టిపిసిసి ఉపాధ్యక్షులు జి.నిరంజన్ అన్నారు. ధరమ్ చంద్ తాహెల్‌కు కుమారులు, కుమార్తెలు కలరు. కాగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధరమ్‌చంద్ తాహెల్ మృతి పట్ల టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి కె.వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం గుప్తాతో పాటు పలువురు నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పాతబస్తీ పురానాపూల్ శ్మశానవాటిలో గురువారం ధరమ్‌చంద్ తాహెల్ అంత్యక్రియలు జరిగాయి.

పదవులు అలంకారం కోసం కాకుండా బాధ్యతగా భావించాలి

సికింద్రాబాద్, ఆగస్టు 4. ప్రభాతవార్త : పదవులు పొందినవారు వాటిని అలంకార ప్రాయంగా భావించకుండా బాధ్యతగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. తెలంగాణ గంగపుత్ర సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది, బౌద్ధనగర్‌కు చెందిన దేశబోయిన రఘును డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఘనంగా సన్మానించారు. గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కైరంకొండ యాదగిరి ఇతర నాయకులు సికింద్రాబాద్‌లోని పద్మారావు గౌడ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ పార్టీకోసం, ప్రజలకోసం కష్టపడ్డవారిని గుర్తించి వారికి సముచిత పదవులు అందజేయం టీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే పలు సంఘాల ద్వారా ఎంతో విలువైన సేవలు అందించిన దేశబోయిన రఘు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా సేవలను విస్తరించాలని సూచించారు. వృత్తిరిత్యా న్యాయవాది కావడం వల్ల సంఘం సమస్యలే కాకుండా ప్రజత సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన అవకాశాలు ఉంటాయని, సంఘం అభివృద్ధితో పాటు సామాజిక సమస్యల పరిష్కారంలో కృషి చేయాలని పద్మారావు గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సుంకు రాంచందర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

హరితహారంలో పౌరులు బాగస్వామ్యం కావాలి

అల్వాల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : హరితహారంలో పౌరులు బాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ పేర్కొన్నారు. గురువారం సత్యసాయి కాలనీ, గ్రీన్‌ఫీల్డ్స్ కాలనీలలో కార్పొరేటర్ మొక్కలు నాటారు. ప్రతి పౌరుడు తమ ఇంటి ముందు మొక్కను నాటి సంరక్షించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో పిఓ రజని టిఆర్ఎస్ నేతలు జ్యోతి, వసుందర, కవిత, ప్రభాకర్, శ్యామ్ సుందర్, లింగం, రాజేష్, స్వప్న, ఉదయ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

నిట్ నం. టెండర్ ప్రకటన నం. 03/EE-I/QQSUDA/2022-23, తేది: 02.08.2022 (2వ పిలుపు). పనిపేరు: పబ్లిక్ మరియు ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) క్రింద తెలంగాణాలో హైదరాబాద్ నగర్ మహల్ కల్చరల్ సెంటర్ అభివృద్ధి మరియు కన్సెషన్ కొరకు ప్రతిపాదనలను ఆహ్వానం. మొత్తం (రూ.లక్షల్లో)- బిడ్: స్వీకరణ ప్రారంభ తేది/సమయం తేది మరియు సమయం: బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం తేది: 03.08.2022 సా.4.00గం. డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 17.08.2022 మ.3.30గం. బిడ్: స్వీకరణ చివరి తేది సమయం: తేది: 17.08.2022 సా.4.00గం. బిడ్ తెరచునది తేది: 17.08.2022 సా.4.30గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నం. శ్రీ శ్రీధర్ EE-I, QQSUDA, దారుల్ షిఫా, హైదరాబాద్. 7995009112. తదువరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-I, QQSUDA.

DIPR.No.45-03-PP/CL/Advt/1/2022-23 తేదీ: 04.08.2022

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ ABDUL MATEEM ALIAS ZEESHAM R/o H No. 17-8-246/36, BAGH E JAHANARA, YAKUTPURA, HYD-23 T.S., have changed my name as ABDUL MATEEN ALIAS ZEESHAN.

★ I, DAWOOD ALI R/o H No. 20-2-536, Flat No. 306, Hussain Alam, Bahadurpura, Hyd-64.T.S.Have changed Name as "DAWOOD ALI SURAR WALA" S/o "Late Mahmood Ali Surat Wala"

LOST AND FOUND

★ నేను రామవేంద్ర పోల్కంపల్లి బోయిన్‌పల్లి హైదరాబాద్‌లో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ # K3143515 పోగొట్టుకున్నాను & జాడ లేదు. దొరికితే సంప్రదించండి: 9880977005.

(Ro.No.23134)

LOST & FOUND

★ I Swapna K, have lost my Original Passport No. J7862413. If found contact : 8074207884

(Ro.No.23254)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.No. 2785 OF 2022

Between:
1. Pillarisetty Seshalatha, W/o. Pillarisetty Parthasaradhi, aged about 62 years, Occ: Housewife, R/o. 2B, Sri Rams Jasmine Residency, 6 Izzath Nagar, Near Hitex, Kothaguda, K.V.Ranga Reddy, Telangana - 500084.
2. Rajanala Lakshmi, W/o. Rajananla Sambasiva Rao, aged about 69 Years, Occ: Housewife, R/o. Door No.69-11-3A, SBI Colony, Srinivasa Nagar, Opp. Bort Club, Kakinada (Urban), East Godavari, Andhra Pradesh 533003.
3. Koka Venkata Ramani, W/o. Koka Venkateswara Rao, aged about 66 Years, Occ: Housewife, Rio. #72, 33rd main, 4th Cross, Aryanagar, JP Nagar, 1st Phase, Bangalore South, Bangalore, Karnataka-560078
4. Papineni Padmaja, W/o. Mandulapalli Balaji, aged about 55 Years, Occ: Housewife, R/o. 884 SW, 161st Avenue, Pembroke Pines, FL33027, USA. Rep. by Power of Attorney holder, Mrs. Pillarisetty Seshalatha ...Plaintiffs

And

1. Mandal Revenue Officer, Mandal Revenue Office, Shaikpet, Road No.2, Venkateshwara Nagar, Aurora Colony, Banjara Hills, Hyderabad, Telangana 500034.
2. All Concerned ...Defendants

To
ALL CONCERNED

Please take notice that the above named Plaintiffs filed the above Suit against the Defendants for Declaration to declare the Plaintiffs as legal heirs of deceased Mrs. Papineni Rukmani, W/o. late Papineni Ramakrishna Rao in respect of Suit Schedule Property i.e. Flat No.2A, bearing Municipal No. 8-2-268/S/2/A on the Ground Floor in the building named "Satya Apartments" admeasuring 760 Sq. Ft. with all fittings and fixtures, along with 1/11th undivided share in the land admeasuring 668 Square Yards, in Plot No.7 old and New No.3 covered by S.No.358 (8-2-268) situated at Shaikpet, Banjara Hills, Hyderabad, Telangana State and bounded by: North : Open Space; East: Plot No.2; West : Road;

ఉప్పల్‌లో ఘనంగా మహంకాళి బోనాల ఉత్సవాలు

మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్‌రెడ్డి, గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త : ఉప్పల్‌లో వైభవంగా మహంకాళి బోనాల ఉత్సవాలు గురువారం జరిగాయి. ఆలయ కమిటి నిర్వహకులు మహాంకాళి లక్ష్మన్, మహంకాళి నరసింహా, రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, వెంకటేశ్వరరెడ్డి, అరటికాయల భాస్కర్, మేకల మధుసూధన్ రెడ్డి, ఆకుల మహేందర్, వేముల సంతోష్‌రెడ్డి, చింతల నరసింహారెడ్డి, గరిక సుధాకర్, మస్క సుధాకర్, టంటం వీరేష్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డిఆధ్వర్యంలో ఉప్పల్ మహంకాళి ఆలయం, ఈదమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోరంపేట కృష్ణ,సల్ల ప్రభాకర్‌రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, మంద మురళీకృష్ణారెడ్డి,రఘు, హనుమంతు, సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి, మేకల హనుమంతరెడ్డి, గోపు సదానంద్, అన్య బాలకృష్ణ, నెర్థం భాస్కర్‌గౌడ్, రంగ భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎనీ ్వఎస్ఎస్ ప్రభాకర్, గొరిగె కృష్ణ,యు.బల ్వంతాచారి, రావుల బాలకృష్ణగౌడ్, తదితరులు పాల్గొని శ్రీ మహంకాళి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అదే విధంగా సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న ఈదమ్మ దేవాలయాలలో ఉత్సవాలు బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈదమ్మ ఆలయ కమిటి నేతలు గుమిడెల్లి నర్సింగ్‌రావు, జి.నరసింహా, జి.మల్లేష్, జి.యాదయ్య, జంగయ్య, పి.మల్లేష్, లక్ష్మయ్య తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద సిఐ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోటాపోటీగా ఫలహార బండ్ల ఊరేగింపు : ఉప్పల్ మహంకాళి ఆలయం ఉత్సవాల సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫలహార బండి ఊరేగింపు నిర్వహించారు. బోరంపేట మురళీకృష్ణ, బింగి భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ వీధులలో ఘనంగా ఫలహార బండి ఊరేగింపు చేపట్టారు. పలువురు పార్టీల నేతలు పోటాపోటీగా నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపుతో సందడి నెలకొంది.

ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రజా పథకాలు

చెక్కు అందజేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక ప్రజాసంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలిచే ఏకైక పార్టీ టిఆర్ఎస్ అని పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన టిఆర్ఎస్ నాయకుడు డి.రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రూ.2లక్షల చెక్కును గురువారం మంత్రి సబిత మృతుని భార్య భాగ్యకు అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రతి కార్యకర్త పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాదభీమా అమలు చేస్తుండగా, ప్రమాదాల్లో మృతి చెందిన కార్యకర్తలకు ఆర్థికంగా ఆసరా లభిస్తుందన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరా... ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలుస్తుంది అని మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన సాలమ్మకి రూ.35 వేలు, సాయికిరణ్‌కి రూ.37వేలు, మల్లయ్యకి రూ.60వేలు, పావనికి రూ.60వేలు, వెంకటమ్మకి రూ.18వేలు మొత్తం రూ.2.10 లక్షల చెక్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి అశోక్, గౌని శ్రీనివాస్‌గౌడ్, రాగం సునీల్‌యాదవ్, మొగిళ్ళ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ జనప్రియాలో గర్భిణీలకు సామూహిక సీమంతం

సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జనప్రియా మహానగర్ కాలనీలో గురువారం గర్భిణీలకు సామూహిక సీమంతం కార ్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

బోయలను ఎస్టీలో చేర్చాలని ధర్నా

ఉప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ తెలంగాణ వాల్మీకి బోయల ఐక్య కార్యాచరణ కమిటి ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాల్మీకి బోయల ఐక్య కార్యాచరణ కమిటి నేతలు గోపాల్, బాలరాజు, అంజనేయులు, నరసింహా, శేఖర్, శివరాజ్, మహేష్, రాము, చిన్న నరసింహా, సత్యయరాజ్, గంగు, ఆర్కే, నరేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అదికారం లోకివచ్చి 8 ఏళ్లు గడిచినా బోయలకు ఇచ్చిన హామీ అమలు కావడంలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, ధర్నాలు చేపట్టినట్లు తెలిపారు. వాల్మీకుల సమస్యలపై పోరాటం తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వాల్మీకి బోయల ఐక్య కార్యాచరణ కమిటి నేతలు పాల్గొన్నారు.

రామప్ప ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బేతి

ఉప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త : యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప మందిరాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి గురువారం పలువురు పార్టీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆలయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఎన్నో పురాతనకట్టడాలను పరిరక్షించి దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి, అరటికాయల భాస్కర్, రేపాక కుమారస్వామి, కృష్ణారెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న భవనాలలో నివసించవద్దు

పురాతన భవనాలను కూల్చివేయిస్తున్న అధికారులు

మలక్‌పేట, ఆగస్టు 4 ప్రభాతవార్త : శిథిలావస్థకు చేరుకున్న భవనాలలో ప్రజలు నివసించవద్దని మలక్‌పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఎసిపి ఫయీం, సెక్షన్ అధికారులు ప్రకాష్, సునీతలు పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మలక్‌పేట సర్కిల్ పరిధిలో శిథిలావస్థకు చేరిన పలు నివాసాలను గుర్తించి కూల్చివేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలక్‌పేట సర్కిల్ పరిధిలో అక్బర్‌బాగ్, సైదాబాద్, ఓల్డ్ మలక్‌పేట, అజంపుర, మూసారాంబాగ్, దారుషిఫ, నూర్‌ఖాన్ బజార్ తదితర ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరుకున్న సుమారు 12 నివాసాలను గుర్తించి కూల్చివేయడం జరిగిందన్నారు. మరో రెండు నివాసాలకు మరమ్మతులు చేసుకుంటుండగా, రెండు నివాసాలను సీజ్ చేయడం జరిగిందని వివరించారు. వర్షాకాలం మూలంగా శిథిలావస్థకు చేరిన చేరిన నివాసాలను ఖాళీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేందర్, గౌస్, సత్యనారాయణ, అల్తాఫ్ పాల్గొన్నారు.

పెద్ద చెరువు సుందరీకరించాలి

పెద్ద చెరువు సుందరీకరించాలని విన్నవిస్తున్న కార్పొరేటర్ చేతన

ఉప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త : రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరించి చెరువు చుట్టూ మొక్కలు నాటాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన సూచించారు. ఈ మేరకు గురువారం అర్బన్ బయోడైవర్సిటీ డైరెక్టర్ శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కక్కిరేణి చేతన మాట్లాడుతూ పెద్ద చెరువు ప్రధానరహదారిలో కుండీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచాలని కోరారు. చెరువు సుందరీకరించి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా హబ్సిగూడ గ్రీన్‌హిల్స్ కాలనీలో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి చేయాలని, పార్కులలో కూడా మొక్కలు నాటాలని కోరారు. దీనిపై డైరెక్టర్ శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చెల్లోజు ఎల్లాచారి, సుమన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సౌభాగ్యలక్ష్మీనగర్‌లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ సౌభాగ్యలక్ష్మీనగర్ కాలనీలో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అల్మాస్‌గూడ మాజీ ఎంపిటిసి సంరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి బంగారు మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రికి వేద పండితుల ఆశీర్వచనం, సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, రామిడి కవితా రాంరెడ్డి, మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస మహోత్సవాలు

ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీ అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. జూలై 29వ తేదీ నుంచి ఆగస్టు 27వ తేదీ వరకు నెల రోజులపాటు దేవాలయంలో శ్రావణమాసం మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం కమిటీ తెలిపింది. మహోత్సవాలలో భాగంగా గురువారం సుదర్శన్ అల్వార్ తిరునక్షత్రం కార్యక్రమంలో భాగంగా సుదర్శన హోమం కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య వైభవోపేతంగా నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ బూస్టర్ డోసు తీసుకోవాలి: శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: కోవిడ్‌వ్యాక్సిన్ మొదటి, రెండు డోసులు వేసుకున్న వారందరూ తప్పకుండా బూస్టర్ డోసు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన బాలాపూర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కోవిడ్ వ్యాక్సిన్ బూస్టర్ డోసు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి నిర్మూలన అయ్యేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇప్పటివరకు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోని వారందరూ తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన కోరారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో బిజెపికి గట్టి ఎదురు దెబ్బ

పెద్దబావి సమరసింహారెడ్డి, నాగనందీశ్వర్‌రెడ్డిలు టిఆర్ఎస్‌లో చేరిక

సమరసింహారెడ్డికి టిఆర్ఎస్ కండువా వేస్తున్న మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని కీలకమైన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిజెపికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. కార్పొరేషన్‌లో పేరున్న నాయకుల్లో ఒకరైన బడంగ్‌పేట్‌కు చెందిన పెద్దబావి సమరసింహారెడ్డి ఆయన కుమారుడైన తెలంగాణ బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దబావి నాగనందీశ్వర్‌రెడ్డిలు బిజెపికి గుడ్ బై చెప్పారు. ఈ సందర్భంగా వారు గురువారం తమ అనుచరగణంతో గులాభి పార్టీలో చేరారు. బడంగ్‌పేట్ సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, కార్పొరేషన్‌పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, కో-ఆప్షన్ సభ్యులు మర్రి జగన్మోహన్‌రెడ్డి, సమైక్య జ్యోతి అశోక్, యువజన విభాగం అధ్యక్షుడు కర్రె సాయి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుట్టగళ్ళ సంతోష్‌లతో కలిసి వారు మంత్రి సబితారెడ్డి, యువ నేత పట్లోళ్ళ కార్తీక్ రెడ్డిల సమక్షంలో గులాభి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా వారి వర్గీయులైన పొలంగారి హరికృష్ణారెడ్డి, శైలేందర్, శ్రీకర్, శ్రీశైలం, శరత్, సిద్దార్థలతో పాటు పలువురు టిఆర్ఎస్‌లో చేరారు.

గ్రూపు రాజకీయాలతో విసిగి రాజీనామా... నియోజకవర్గంలో బిజెపిలో ఉన్న గ్రూపులు, వారి రాజకీయాలు చూసి విసుగుచెంది ఆ పార్టీని వీడామని పెద్దబావి సమరసింహారెడ్డి, పెద్దబావి నాగనందీశ్వర్‌రెడ్డిలు వెల్లడించారు. టిఆర్ఎస్‌లో చేరిన తర్వాత వారు మాట్లాడుతూ బిజెపిలో నేతలు గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ కింది స్థాయి నాయకులను, కార్యకర్తలను ఇబ్బందుల్లో నెట్టుతున్నారని ఈ కారణాల వల్ల ఆ పార్టీలో ఇమడ లేక బయటికి వచ్చామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అకుంఠిత దీక్షతో అవిశ్రాంతంగా పని చేస్తున్న సబితారెడ్డికి అండగా ఉండాలని టిఆర్ఎస్‌లో చేరామని వారు పేర్కొన్నారు.

నిరుపేదల ఆకలి తీర్చడం గొప్ప పుణ్యం : బండారి లక్ష్మారెడ్డి

సికిందర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్న లక్ష్మారెడ్డి

కుషాయిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త : నిరుపేదల ఆకలి తీర్చడంలో ఉన్న పుణ్యము మరెక్కడ లభించదని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కందిగూడా నాగదేవత ఆలయంలో సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు జీ సికిందర్ ఆధ్వర్యంలో సుమారు 1000మందికి ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సికిందర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భైరి నవీన్ గౌడ్ ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైదేహి అనాథ బాలికల ఆశ్రమానికి నాగార్జున విద్యా సంస్థల వితరణ

అనాథ ఆశ్రమానికి సరుకులు అందజేస్తున్న దృశ్యం

సైదాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త: గాయత్రినగర్‌లోని నాగార్జున మాంటెస్సోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు గురువార ం సైదాబాద్‌లోని వైదేహి అనాథ బాలికల ఆశ్రమానికి ఐదు క్వింటాళ్ల బియ్యం, 60 కిలోల కందిపప్పును విరాళంగా అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన ఛారిటీడే సందర్భంగా విద్యార్థుల నుంచి సేకరించిన సరుకులకు తోడుగా పాఠశాలయాజమాన్యం మరికొంత కలిపి ఆశ్రమానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యాసంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లో సేవాభావంపెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడుతాయన్నారు. సమాజం పట్ల చిన్నారులకు అవగాహన కలిగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.రవీందర్‌రెడ్డి, ఇంఛార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి సంరక్షణ అందరి భాధ్యత

విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్న స్కూల్ యాజమాన్యం

తార్నాక, ఆగస్టు 4 ప్రభాతవార్త: ప్రకృతిని సంరక్షించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తార్నాక నారాయణ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేష్ పేర్కొన్నారు. నారాయణ ఒలంపియాడ్, స్కూల్ విద్యార్థులు ప్రకృతిని సంరక్షించాలని కోరుతూ బ్యానర్, ప్లకార్డులతో అవగాహన ర్యాలి నిర్వహించారు. అనంతరం మొక్కలు, చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కలు నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. స్కూల్ ఆవరణలో పిల్లలతో మొక్కలు నాటించారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన భాధ్యతను కూడ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం బాల పరమేశ్వర్, కో ఆర్డినేటర్ ఆజాద్, ఎవో శశీధర్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ జవేరియాతో పాటు స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ జ్యోతికి పితృ వియోగం



పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న అనురాధ తదితరులు

తుర్కయంజాల్, ఆగస్టు 4 ప్రభాతవార్త: తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ యంఎన్ఆర్ జ్యోతి తండ్రి మరణించారని తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి కమిషనర్ తండ్రి పార్థివ దేహానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధరాంరెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వెళ్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, రేవల్లి యాదగిరి, వంగేటి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు కాంగ్రెస్ అండ: యెల్మేటి అమరేందర్‌రెడ్డి

బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: భారీ వర్షాల నేపథ్యంలో ఇబ్బందుల్లో ఉన్న వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన స్వంత ఖర్చుతో వరద బాధితులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికే చాలా మంది భారీ వర్షాలు, వరదల వల్ల చాలా నష్టపోయారనీ వారికి కాంగ్రెస్‌అండగా ఉండి సాయం అందిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు టి.కుమార్‌రావు, ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్, నాయకులు కోట్ల శ్రీనివాస్, తివారి, చలం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు పంపిణీ చేసిన మిధాని యాజమాన్యం

జాతీయ జండాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సైదాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త: ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రక్షణ రంగ సంస్థ మిధాని యాజమాన్యం గురువార ం తమ సంస్థలోని ఉద్యోగులకు జాతీయ జండాలను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ కుమార్ ఝా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్న సందర్భంగా ఆజాది కా అమృత్ మహోత్సవ్‌ను నిర ్వహిస్తున్నామన్నారు. మిధాని ఉద్యోగులందరు తప్పని సరిగా తమ ఇళ్ల వద్ద జాతీయ జండాను ఎగురవేసి హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మిధాని ప్రొడక్షన్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ టి.ముత్తుకుమార్ మాట్లాడుతూ జాతీయజండాను ఎగురవేసేటప్పుడు కోడ్‌ను పాటించాలని సూచించారు.

పేద వధువుకు పుస్తె మట్టెల పంపిణీ

ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: నిరుపేద కుటుంబానికి చెందిన వధువు వివాహానికి అవసరమైన పుస్తెమట్టెలను రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అందజేశారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలోని మాదన్నపేటలో నివాసం ఉంటున్న రోజువారి కూలీపని చేసుకునే ధర్వే కల్పన కూతురు వీణ వివాహం సందర్భంగా గురువారం ఆమెకు పుస్తెమట్టెలు, చీర, గాజులు అందజేసినట్లు శ్రీనివాస్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా రూ.1,00,110 తీసుకోవాలని సూచించారు.

ఈ నెల 10నుండి సంతోషిమాత, గణపతి ప్రతిష్టాపన మహోత్సవాలు

వనస్థలిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ వెంకటేశ్వర కాలనీలోని ఈ నెల 10నుండి 12వ తేదీవరకు సంతోషిమాత, గణపతి ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ బాలాజీ తెలిపారు. 10వతేదీ బుధవారం గోపూజ,గణపతి పూజ, పుణ్యాహవచనం, 11న గణపతి ప్రార్థన, ప్రాతఃకాల అర్చనలు, హోమం, 12న జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధీశ్వరులు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర్ భారతీ మహాస్వామి కర కమలములచే యంత్ర ప్రతిష్ట, కళాన్యాసం, శిఖర స్థాపన, కుంభ దర్శనం తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: డివిజన్లో నత్త నడకన పనులు జరుగుతున్నాయని వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కోరారు. డివిజన్లో పనులు ముందుకు సాగడం లేదని పనులు వేగవంతంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్బీనగర్ జోనల్‌కమిషనర్ పంకజకు ఆమె వినతి పత్రాన్ని అందజేశారు. డివిషన్‌లో నత్తనడక నడుస్తున్న యూజీడి పైప్‌లైన్, విజయపురికాలనీ నాలా, జేబీకాలనీ నాలా, సీసీరోడ్స్, క్యాచ్ పిట్ కవర్ మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు.

టిఆర్ఎస్ పాలనలో పేద విద్యార్థులు చదువుకు దూరం : సామ రంగారెడ్డి

వంట గదిలో బియ్యాన్ని పరిశీలిస్తున్న సామ రంగారెడ్డి, లచ్చిరెడ్డి

వనస్థలిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త : పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే విధంగా టిఆర్ఎస్ పాలన తీరు ఉందని రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి విమర్శించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను స్థానిక కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డితో కలిసి గురువారం సందరించారు. ఈ సందర్భగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను, విద్యార్థుల చ